


రాయలసీమ

APTEL/26/A7874

# దరువు

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080



ప్రచురణ : అనంతపురం/శ్రీసత్యసాయి | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | గురువారం 24 సెప్టెంబరు 2026 | సంపుటి : 01, సంచిక : 03 | పేజీలు : 04, వెల రూ.2


## 'ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'

- ఐరాస వేదికగా ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- ఒప్పందం లేకుంటే నాశనం చేస్తామంటూ వ్యాఖ్య
- ఎన్నికల తర్వాత డీల్ కుదురుతుందని అంచనా
- ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని పిలుపు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా కీలక వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేసే అవకాశం మిగతా 2లో

## 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మిగతా 2లో

### మొదటి విడతగా 24 వేల మంది
## పేదలకు పట్టాల పంపిణి



- ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు.
- 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలోఈ పట్టాలను పేదలకు అందిస్తామని పేర్కొన్నారు.
- విజయవాడ వాసులకు దసరా, దీపావళి పండగ ముందే వస్తుందని అన్నారు.

ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఈ పట్టాలను పేదలకు మిగతా 2లో

### తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
## రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- కృష్ణా జలాల విడుదలపై కర్ణాటక సీఎంకు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్
- ది పారడైజ్ ప్రీమియర్ వేళ హీరో నాని విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం
- అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు
- ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు
- పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది.
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.
- ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు.



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది.రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఉద్యోగ సంఘాలు మిగతా 2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పసికందుల మరణాలు



- ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.
- ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరినట్లు సమాచారం. మృతుల్లో దుబ్బగూడ, లింగాపూర్‌కు చెందిన శిశువులు ఉన్నట్లు తెలిసింది.ప్రమాదం అనంతరం పొగ పీల్చిన పలువురు శిశువులను మిగతా 2లో

### రూ.5వేల కోట్ల విలువైన భూములను
## గీతం పేరుతో కబ్జా చేస్తున్నారు.

**చంద్రబాబు వచ్చాకే తాగునీటి సమస్య: వైఎస్ జగన్**

- డిజిటల్ డైరీలో నమోదు నమోదు చేయండి
- గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.
- దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు.
- పార్టీ అభివృద్ధి, స్థానిక సమస్యలు సహా పలు అంశాలపై చర్చించారు.



తాడేపల్లి : గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు. దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మిగతా 2లో

### దేశంలో 1980 ఫోటో ట్రెండ్..
### రాష్టంలో 1980ల నాటి పరిస్థితులు



రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్

రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య

జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మిగతా 2లో

### అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు..
## కూటమి క్లీన్ స్వీప్ చేయాలి

**ఉపాధ్యాయులపై దాడి చేసిన వారు పరారయ్యారు**

- స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్న లోకేశ్
- ఎన్నికలు జరగవనే అపోహలు ఎవరికీ వద్దని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో పలువురు మంత్రులతో నిర్వహించిన ప్రత్యేక బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

### బీజేపీలో కీలక మార్పులు..
## ఏపీ, తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిలు



- బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది.
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా డాక్టర్ అరవింద్ భదౌరియాను, కో-ఇన్‌చార్జిగా శ్రీమతి వనతి శ్రీనివాసన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది.

బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా మిగతా 2లో

### మైహోమ్ సహా పలు పారిశ్రామిక
## సంస్థలకు ప్రోత్సాహకాలు

- 2027లోగా హంద్రీనీవా పనులు పూర్తవ్వాలి
- రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు
- నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రిలయన్స్ ఏర్పాటు చేయనున్న అగ్రికల్చర్ స్కూల్‌కు కూడా అంకురార్పణ
- వరుస కార్యక్రమాలతో ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు బిజీ బిజీ



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, భారీ పెట్టుబడుల ఆకర్షణ, స్థానిక యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి నిర్మాణంలో భూములిచ్చిన ఎల్‌పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలను సవరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. మిగతా 2లో

### 'కష్టంలో ఉన్న ప్రతీ ఒక్కరి వద్ద
## జగన్ మనిషి ఉండాలి'




- స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టినా వారికి అండగా నిలవాలన్నారు.

కృష్ణా జిల్లా: స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

రాయలసీమ దరువు APTEL/26/A7874
గురువారం 24 సెప్టెంబరు 2026

## 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా అవకాశం ఇవ్వండి..అశ్వత్థ నారాయణ. నాగలక్ష్మి..



పెనుకొండ,దరువు న్యూస్ :పెనుకొండ మునిసిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిత్వానికి పార్టీ తరపు తమకు అవకాశం కల్పించాలని కోరుతూ టిడిపి సీనియర్ నాయకులు అశ్వర్థ నారాయణ ఆయన భార్య నాగలక్ష్మి టిడిపి నాయకులను కోరారు.ఈ సందర్భంగా మిట్టమీద ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఎన్టీఆర్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పెనుకొండ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులకు బుధవారం తమ బయోడేటాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం మా కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా అహర్నిశలు పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిక్స్ మాన్ కమిటీ సభ్యులు రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి,పట్టణ అధ్యక్షుడు శ్రీరాముల యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టుల సంఘం నాయకులు..

పెనుకొండ,దరువు న్యూస్ : పెనుకొండలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎన్ శేఖర్ను ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సీఐ శేఖర్కు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు సీఐగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



పోతలయ్య మురళీధర్ నాయుడు,జాకీర్ హుస్సేన్, బి శ్రీనివాసులు,నవీన్ కుమార్,సాయి ప్రసాద్, హరి రెడ్డి,హరి ,మారుతి, రామంజి, క్రిష్టఫర్, శ్రీనివాసులు ,నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ-2025పై సీబీఐ విచారణ జరిపించాలి

విజయవాడ దరువు న్యూస్: డీఎస్సీ-2025 నియామకాల్లో అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు.శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడి అంశాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం లోక్భవన్ వద్ద మీడియాతో జగన్ మాట్లాడుతూ డీఎస్సీ నియామక ప్రక్రియలో ప్రశ్నపత్రం తయారీ, పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఒకే



వ్యవస్థకు అప్పగించడం, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాత్ర, స్పోర్ట్స్ కోటా నియామకాలు, నకిలీ ధ్రువపత్రాల ఆరోపణలు వంటి అంశాలపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు. వీటిపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనూ జగన్ డీఎస్సీ-2025పై సీబీఐ విచారణ కోరుతూ ఆరోపణలు చేసిన విషయం నమోదైంది.శాప్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 21న జరిగిన నిరసన సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడి జరిగిందని జగన్ ఆరోపించారు.శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపైనే కేసులు నమోదు చేశారని, రివర్స్ కేసులు పెట్టారని విమర్శించారు.ఈ ఘటనపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.డీఎస్సీ నియామకాల్లో పారదర్శకతపై నిరుద్యోగుల్లో నమ్మకం కల్పించేందుకు సీబీఐ విచారణ జరగాల్సిందేనని జగన్ పేర్కొన్నారు. తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# మవాటూరు, నాగలూరులో జేసీ తనిఖీ



పెనుకొండ, దరువు న్యూస్: పెనుకొండ డివిజన్ పరిధిలోని మవాటూరు, నాగళూరు గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీ-సర్వేలో భాగంగా ఉమ్మడి ఎల్పీఎంల విభజన పనుల పురోగతిని సమీక్షించారు.భూ య-జమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూముల హద్దులను స్పష్టంగా నిర్ధారించి, డిజిటల్ రికార్డులను పక్కాగా సవరించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక రైతులతో మాట్లాడిన జేసీ.. రీ-సర్వే, భూ హక్కులు, ఖాతాల విభజనకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరిహద్దు వివాదాల పరిష్కారానికి రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఉమ్మడి ఎల్పీఎంల విభజన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ, సర్వే సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్కుమార్, తహశీల్దార్ స్వాతి, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి బదిలీపై విచారణకు వినతి



కదిరి దరువు న్యూస్:తనకల్లు మండలం కోటపల్లి పంచాయతీ పరిధిలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఒక సంస్థకు కేటాయించిన ప్రభుత్వ భూమిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఏపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు కదిరి ఆర్డీవో కళావతిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఏ ప్రాతిపదికన, ఏ ఉత్తర్వుల ద్వారా, ఏ ప్రయోజనం కోసం సంస్థకు కేటాయించారో అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరారు.భూమి కేటాయింపు షరతులు, సంస్థ సమర్పించిన ప్రతిపాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నిర్ణీత గడువులో కార్యకలాపాలు ప్రారంభించిందా లేదా, ప్రస్తుతం భూమి ఏ విధంగా వినియోగంలో ఉందనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశా-రు.అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, సంబంధిత రెవెన్యూ రికార్డులు, భూమి కేటాయింపునకు సంబంధించిన పూర్తి ఫైలును పరిశీలించాలని కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై తాను ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా, అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు.ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి అయినందున దాని కేటాయింపు, వినియోగంపై పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని ఆంజనేయులు పేర్కొన్నారు. నిబంధనల ఉల్లంఘన ఉన్నట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బలిజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి



పుట్టపర్తి దరువు న్యూస్:రాబోయే పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల్లో బలిజలకు జనాభా ప్రాతిపదికన సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని బలిజ సంఘం నాయకులు, సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని రాజకీయ పార్టీలను కోరారు.ఈ మేరకు బుధవారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో 5 వేల మందికి పైగా బలిజ ఓటర్లు ఉన్నప్పటికీ, గత మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డుల్లో ఏ పార్టీ కూడా బలిజలకు కౌన్సిలర్ స్థానాన్ని కేటాయించలేదన్నారు.రాబోయే ఎన్నికల్లో బలిజలకు తగిన సంఖ్యలో కౌన్సిలర్ స్థానాలతో పాటు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.బలిజలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంలో అన్ని పార్టీలు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.తగిన ప్రాధాన్యం కల్పించకపోతే సామాజిక వర్గం తరఫున తగిన విధంగా స్పందిస్తామని తెలిపారు.

## రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించిన సీపీఎం



పుట్టపర్తి, దరువు న్యూస్: పుట్టపర్తి కార్మిక కర్షక భవన్లో సీపీఎం ఆధ్వర్యంలో వర్క్షాప్లో భాగంగా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ హాజరై ప్రస్తుత, స్థానిక రాజకీయ పరిస్థితులపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రాజకీయ పరిణామాలను కార్యకర్తలు లోతుగా అధ్యయనం చేసి, ఎన్నికల హామీలు, వాటి అమలు తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సి. రామకృష్ణతో పాటు జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



రాప్తాడు దరువు న్యూస్:రాప్తాడు నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ పర్యటన కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం జరిగిన పర్యటనలో భారీ ర్యాలీ, ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశం విజయవంతమయ్యాయని తెలిపారు. లోకేష్ పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు విజయవంతం చేసిన రాప్తాడు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులకు సునీత కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ కార్యకర్తలకు ఇచ్చిన దిశానిర్దేశం నూతన స్ఫూర్తిని కలిగించిందన్నారు.రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి పరిటాల కుటుంబం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రత్యామ్నాయ విత్తనాలతో పంటల సాగు పెంచాలి



అనంతపురం, దరువు న్యూస్: ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని మిగిలిన విస్తీర్ణంలోనూ పంటల సాగు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులతో ప్రైమరీ సెక్టార్పై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లాలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా 275.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 176.1 మి.మీ. మాత్రమే నమోదైందని అధికారులు తెలిపారు. జిల్లాలో 3,43,394 హెక్టార్లలో పంటలు సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,78,407 హెక్టార్లలో సాగు పూ-ర్తయిందని వివరించారు.కొర్రలు, జొన్నలు, ఉలవలు, అలసందలు, పెసలు తదితర ప్రత్యామ్నాయ విత్తనాలను వినియోగించి మిగిలిన భూములను సాగులోకి తీసుకురావాలని, పశు గ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలని జేసీ సూచించారు. ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే 98 శాతానికి పైగా పూర్తయినందున నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

